# నవంబర్ మాసంలోనే..అమరులు అయ్యారు

**అన్ని పాలకవర్గ పార్టీలు ప్రజలను వంచించి మోసం చేస్తున్నాయి..**

**సిపిఐ ఏం ఏంల్ ( న్యూ డెమోక్రసీ ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న**




**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 7:** నవంబర్ మాసం లో భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన పోరాటంలో.. రివిజనిస్టులు, రాజ్యం, గుండాలు, మాఫియాలచే, బూటకపు ఎన్కౌంటర్ల పేరున అనేకమంది అమరులయ్యారని.. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న గుర్తు చేశారు.నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభ ల వారోత్సవం లో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యం లో కురవి మండలం బంచరాయి తండా గ్రామంలోని కామ్రేడ్ వాంకుడోత్ హచ్చు స్మారక స్తూపం వద్ద గ్రామ సీనియర్ నాయకులు భూక్య హత్య కామ్రేడ్ రుణావత్ నునవత్ లింగ్యా స్మారక స్తూపం వద్ద గ్రామ కార్యదర్శి కామ్రేడ్ బానోతు రూప్లా లు జెండాలు ఎగురవేశారు, ఈ సందర్భంగా మండల వెంకన్న మాట్లాడుతూ.. భూమి భుక్తి ముక్తి కోసం సాగుతున్న విప్లవ ఉద్యమంలో నవంబర్ మాసంలోనే.. అనేకమంది అమర వీరులు నేలకు ఒరిగారన్నారు, అమరుల ఆశయాల కొనసాగింపుగా.వారిని స్మరించుకుంటూ సంస్మరణ సభలను నిర్వహిస్తున్నామని అన్నారు.అన్ని పాలకవర్గ పార్టీలు ప్రజల్ని వంచించి మోసం చేయడం తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలం అవుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న, పాపన్న, నాయకులు గుజ్జు దేవేందర్ బట్టు చైతన్య బానోతు లచ్చిరాం హాప్లూ కేస్లి సూక్య తావు భిక్రీ అనసూయ వీరన్న బిచ్చ వెంకన్న భీమాతదితరులు పాల్గొన్నారు

# నన్ను నా ప్రజలను, నీ కుటుంబం తడిగుడ్డతో గొంతు కోయాలని చూశారు

**- చేసిన తప్పులు, పడబోయె శిక్షలు మీకు తెలుసు - రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 7 :** తొర్రూరులోని వ్యవసాయ మార్కెట్ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాటడుతూ.నేను కేసిఆర్ కాళ్ళు పట్టుకున్నాను అన్నారు తండ్రిలాభావించి కాళ్లు పట్టుకుంటే నువ్వు, నీతండ్రి, మీ..కుటుంబం తడిగుడ్డతో నన్ను నా..వెంట ఉన్న లక్షలాదిమంది ప్రజల గొంతుకోయాలని ప్రయత్నిస్తే గడిచిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు మీకు ఎలాంటి గుణపాఠం నేర్పారో తెలుసు కదా! అని హెచ్చరిక చేశారు గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు ఎందుకు తడుముకుంటావు అని మాజీ మంత్రి కేటీఆర్ ను ఎద్దేవా చేశారు.నువ్వు చేసిన తప్పులేంటో నీకు తెలుసు, పడబోయే శిక్షలు ఏంటో కూడా నీకు తెలుసుకదా! హాస్యం పండించారు. ఈ కార్యక్రమంలోపాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్, మహబూబాబాద్ యంపి బలరాంనాయక్, వరంగల్ యంపి కడియం కావ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంత వరకు గండ్ర సత్యన్నతోనే నా ప్రయాణం

**కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము**



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 7 :** ఊపిరి ఉన్నంత వరకు గండ్ర సత్తన్న తోనే నిత్యం నా ప్రయాణం సత్యన్న వీరాభీమాని..కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము అన్నారు తన అభిప్రాయాలను విలేకరులతో పంచుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన నడిగోటి సుగుణ-రాజయ్య దంపతులకు 24 ఫిబ్రవరి 1990న జన్మించిన రాము విద్యాభ్యాసం 1నుంచి 5వ తరగతి వరకు ఆర్ఆర్ జీవి మొగుళ్ళపల్లిలో, 6నుంచి 10వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ మొగుళ్ళపల్లిలో, ఓపెన్ ఇంటర్ జడ్పీహెచ్ఎస్ మొగుళ్ళపల్లిలో విద్యనభ్యసించిన ఆయన తన తండ్రి రాజయ్య బాటలో పయనించసాగాడు. తన తండ్రి కళాకారుడు కావడంతో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ..కళాకారునిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. చిన్నప్పటి నుంచే రాము రామాయణం, బుర్రకథలు, బాలనాగమ్మ లాంటి నాటకాలలో మంచి ప్రదర్శనను కనబరిచి తండ్రికి తగ్గ తనయుడిగా పేరు ప్రఖ్యాతులు గడించాడు. మండలంలో కళాకారునిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రాము 2001 సంవత్సరంలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా కొనసాగుతున్న తెలంగాణ ఉద్యమంలో నడిగోటి రాము నేను సైతం అంటూ..పార్టీల కతీతంగా మండలంలో విద్యార్థి జేఏసీని ఏర్పాటు చేసి, వినూత్నమైన రీతిలో కార్యక్రమాలకు రూపకల్పన చేస్తూ..మండలంలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాడు. అనంతరం 2009 సంవత్సరంలో గండ్ర సత్యన్న వీరాభిమానిగా మారి..ఆయన నేతృత్వంలో టిడిపిలో చేరారు. అప్పటి నుంచే గండ్ర సత్యన్న అడుగు జాడల్లో ప్రయాణిస్తూ..నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ..గండ్ర సత్యన్నను భూపాలపల్లి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే తన లక్ష్యంగా భావించేవాడు. కాగా 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గండ్ర సత్యన్న అభ్యర్థిత్వం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖరారు చేయడంతో అప్పటినుంచి గ్రామాలలో పర్యటిస్తూ.. కాంగ్రెస్ కార్యకర్తలను, గండ్ర సత్యన్న వీరాభీమానులను ఏకం చేస్తూ..గండ్ర సత్యన్న గెలుపే లక్ష్యంగా పనిచేసి, ఆయన గెలుపులో మండలంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం రాము కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూనే..ఇందిరమ్మ ఆదర్శ గ్రామ కమిటీ మెంబర్ గా ఎంపికైనాడు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదోడి ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేతృత్వంలో ఇందిరమ్మ ఆదర్శ కమిటీ పనిచేస్తుందని, ఇందిరమ్మ ఆదర్శ కమిటీలో ఎంపిక చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఈ సందర్భంగా రాము కృతజ్ఞతలు తెలుపుతూ.. ఇందిరమ్మ ఆదర్శ కమిటీ మెంబర్ గా పారదర్శకంగా పనిచేసి, అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. పేదవారి కళ్ళల్లో ఆనందం చూడడమే తన లక్ష్యమన్నాడు.

# పెద్దమ్మతల్లి దేవాలయాన్ని సందర్శించిన నడిగోటి రాము

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 7 :** ముదిరాజ్ కులస్తులు ఆరాధ్యంగా భావించి..నిత్యం కొలిచే పెద్దమ్మతల్లి దేవాలయాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు నూతనంగా నిర్మించి..విగ్రహ ప్రతిష్టాపన చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము గురువారం దేవాలయాన్ని సందర్శించి మొక్కులను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బహుజన గుళ్ల నిర్మాణంతోనే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని భావించి..నాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బీసీలందరినీ ఏకతాటి పైకి తేవడం కోసం, వారిలో సమైక్యత భావాన్ని నింపడం కోసం, బహుజన గుళ్ల నిర్మాణానికి కృషి చేశాడని ఆయన గుర్తు చేశారు. అలాగే పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ముదిరాజ్ కులస్తులతో పాటు ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో, పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని ఆ పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు నడిగోటి రాము తెలిపారు.



## భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్‌ను కలిసిన జిల్లా కబడ్డీ అసోసియేషన్



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 7 :** శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావును గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ తక్కల్లపల్లి రాజు నేతృత్వంలో కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ పండుగ శ్రీనివాస్, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించారు .కబడ్డీ క్రీడా సమస్యలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..కబడ్డీ క్రీడకు సంబంధించిన సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు కబడ్డీ క్రీడ అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు.

## బీజేపీ పై ఫైర్ అయిన ఎర్రబెల్లి పున్నం చంద్రరావు

**రాహుల్ ఇంటికెళ్తే ఆయన కులం,**

**మతమేంటో చెప్తారని ఘాటు వ్యాఖ్య**


**తొలి సమయం జయశంకర్ భూపాల పెల్లి నవంబర్ 7:**



కుల, మతాల మధ్యన చిచ్చు పెట్టడం మంచి విధానం కాదు అంటూ బిజెపి పై కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు ఫైర్ అయ్యారు. భజించు..పాలించు అనేది ఆ పార్టీ మనస్తత్వమని ఆయన నిప్పులు చెరిగారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి ఎమ్మెల్యే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మహేందర్ రెడ్డి మాట్లాడిన తీరుపై మండిపడ్డారు. బిజెపి మతతత్వ పార్టీ అని, ఆ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం పాటుపడలేదని విమర్శించారు. బిజెపి నాయకులు రాహుల్ కులంపై ప్రశ్నిస్తున్నారు. కుల గణన ఫామ్ తీసుకొని ఆయన ఇంటికి వెళ్తే..రాహుల్ గాంధీ కులం ఏంటో ఆయన చెప్తారన్నారు. గత పదేండ్లలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు ఓ వేదిక కూడా లేకుండేదని..ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్ర ప్రజలకు పాలన అందిస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ కంచెలు బద్దలు కొడతామని చెప్పి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి అన్నట్లుగానే ముఖ్యమంత్రిగా చేసి చూపించాడన్నారు. ప్రగతి భవన్ ఉన్నచోట ఇప్పుడు ప్రజా పాలన కొనసాగుతుందని పున్నం చందర్ రావు పేర్కొన్నారు.

## బీసీల అభ్యున్నతి కోసమే కుటుంబ సమగ్ర సర్వే : బండారి ఓదెలు

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 7 :** బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో ఎదగడం కోసమే కుటుంబ సమగ్ర సర్వే అని గండ్ర సత్యన్న వీరాభిమాని బండారి ఓదెలు అన్నారు.



గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ హిందూమతం పేరుతో..అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తూ..బీసీలను అణచి వేస్తుందని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు దేశ సంపదలో సమాన వాటా దక్కించేందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన చేపడుతామని తెలంగాణలో మాట ఇచ్చారని, ఆయన ఇచ్చిన మాట ప్రకారమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో కుల గననకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు స్థానిక సంస్థల్లో ఉన్న రిజర్వేషన్లను కుదించి బీసీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఇప్పుడు బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కుల గణన జరగకుండా, కుల గణనపై అసత్యపు ఆరోపణలు చేస్తూ..బీసీలకు మరింత అన్యాయం చేయాలని చూస్తున్నాయని బండారి ఓదెలు మండిపడ్డారు.

